ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :123 శుక్రవారం ఫిబ్రవరి 27 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## నెక్నాంపూర్‌లో 54 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

-2700 గజాల ప్రజావసరాల స్థలం స్వాధీనం

-అనుమతి ఒకచోట నిర్మాణం మరొకచోట వెలుగులోకి

-ఫెన్సింగ్ వేసి పబ్లిక్ స్పేస్ బోర్డులు ఏర్పాటు






హైదరాబాద్, ఫిబ్రవరి 26 (మనప్రజాప్రతినిధి): హైడ్రా సంస్థ హైడ్రా నెక్నాంపూర్‌లో విలువైన ప్రభుత్వ భూమిని కాపాడింది. సుమారు 2700 గజాల ప్రజావసరాల స్థలాన్ని ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుని, దాని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ఈ భూమి మార్కెట్ విలువ సుమారు 54 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నెక్నాంపూర్ గ్రామంలోని సర్వే నంబరు 31లో 59.14 ఎకరాల ప్రభుత్వ భూమి 2002లో సచివాలయ ఉద్యోగులకు కేటాయించబడింది. 2007లో అనుమతులతో లేఅవుట్ రూపొందించి, ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. లేఅవుట్ ప్రకారం 2700 గజాలు పార్కు మరియు ఇతర ప్రజావసరాల కోసం కేటాయించగా, కొంతమంది దానిని ప్లాట్లుగా మార్చి విక్రయించినట్లు విచారణలో బయటపడింది. సచివాలయ ఉద్యోగుల కాలనీకి ఆనుకుని ఉన్న సర్వే నంబరు 22లోని వెంకటేశ్వర కాలనీ ప్లాట్‌ను చూపించి నిర్మాణ అనుమతి తీసుకుని, వాస్తవానికి పార్కు స్థలంలో నిర్మాణాలు చేపట్టిన ఘటన వెలుగుచూసింది. పునాదులు, స్తంభాలు వేసి స్లాబ్ దశకు చేరుకున్న నిర్మాణాలను హైడ్రా అధికారులు నిలిపివేశారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో మున్సిపాలిటీ, రెవెన్యూ శాఖలతో కలిసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగించారు. అదనంగా గుట్టను ప్లాట్లుగా మార్చి విక్రయించిన మరో ఐదు ప్లాట్లలో ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లను కూడా తొలగించారు. మొత్తం 2700 గజాల ప్రజావసరాల ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, పబ్లిక్ స్పేస్‌గా బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో హైడ్రా కఠిన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు స్పష్టం చేశారు

## వెలుగుమట్ల ఘటనపై మంత్రి పొంగులేటి స్పష్టీకరణ




-బిఆర్ఎస్ హయాంలోనే గుడిసెల కూల్చివేత జరిగిందని ఆరోపణ

-పేదల పేరుతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్న విమర్శ

-అర్హులైన వారికి ఇల్లు, స్థలం ఇస్తామని హామీ

ఖమ్మం,ఫిబ్రవరి 2(మన ప్రజాప్రతినిధి): మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెలుగుమట్లలో పేదల గుడిసెల కూల్చివేత అంశంపై మీడియా సమావేశంలో స్పందించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 2023 జూలై 15న వెలుగుమట్లలో పేదల గుడిసెలను కూల్చివేశారని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు అదే నాయకులు పేదల ఇళ్లు కూలగొడుతున్నామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిం చారు. పేదలపై ప్రేమ ఉన్నట్టు గోబెల్స్ తరహా ప్రచారం చేయడం సరికాదని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం పేదల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిందని, నిజమైన ఏ పేదవాడినీ ఇబ్బంది పెట్టబోమని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్య మంత్రి సూచనల మేరకు ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బాధితులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. నష్టపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. వాస్తవాలను ప్రజల ముందుంచుతామని, పేదల సంక్షేమంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

## రహదారి పనులు నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలి

-ఇందిరాభవన్‌లో ఆర్‌అండ్‌బీ సమీక్ష సమావేశం

-వంతెనలు, నాలుగు లేన్ల రహదారులకు గడువులు

-నాణ్యతలో రాజీ లేదని స్పష్టీకరణ

-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





నల్గొండ, ఫిబ్రవరి 26 (మన ప్రజాప్రతినిధి): రాష్ట్ర మంత్రి కోమటరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ జిల్లాలో జరుగుతున్న రహదారులు, వంతెనల నిర్మాణ పనుల పురోగతిపై ఈ రోజు నల్గొండలోని ఇందిరా భవన్‌లో ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కీలక మార్గాల నిర్మాణం ఆలస్యం కాకుండా వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుద్ధారం అప్పాజిపేటబ్రాహ్మణవెల్లం రహదారి పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని సూచించారు. సోమన వాగుపై పగిడిమర్రి వంతెన నిర్మాణాన్ని మూడు నెలల్లో ముగించాలని గడువు విధించారు. కనగల్ జంక్షన్‌కనగల్ నాలుగు లేన్ల రహదారి, కనగల్ తిమ్మన్నగూడెం, మామిడాల తదితర గ్రామాల రహదారి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో రహదారి అనుసంధానం బలోపేతం అయితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవు తుందని మంత్రి పేర్కొన్నారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడితే గ్రామీణ ప్రాంతాలకు పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంత మైన రహదారులు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. నిర్ణీత గడువులు పాటించని కాంట్రాక్టర్లు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులకు తెలిపారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగు తుందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ విద్యకు కొత్త దిశ

-సమగ్ర మార్పులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం

-కోర్ అర్బన్ ప్రాంత పాఠశాలలకు అత్యున్నత మౌలిక వసతులు

-ఉదయ భోజన పథకం, పాల సరఫరా పకడ్బందీ అమలు

-అధిక ఫీజులపై కఠిన నిబంధనలు, రవాణా సదుపాయాల పైలట్ ప్రాజెక్ట్



హైదరాబాద్, ఫిబ్రవరి 26 (మన ప్రజాప్రతినిధి): ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విద్యాశాఖపై విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నాణ్యత పెంపు దిశగా కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు సామాన్యుల ఆశ్రయంగా మాత్రమే కాకుండా, అత్యుత్తమ విద్య అందించే కేంద్రాలుగా మారాలనే లక్ష్యంతో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా కోర్ అర్బన్ ప్రాంతంలోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లోటుపాట్లను వెంటనే గుర్తించి సరిదిద్దాలని ఆదేశించారు. యంగ్ ఇండియా సమగ్ర పాఠశాలల నిర్మాణంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఆయన కఠినంగా సూచించారు. ఈ పాఠశాలలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని, ఆధునిక తరగతి గదులు, సాంకేతిక సదుపాయాలు, శాస్త్ర ప్రయోగశాలలు, క్రీడా మైదానాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి అన్ని వసతులు కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు భారతీయ విద్యా భవన్, జూబ్లీ హిల్స్ పబ్లిక్ స్కూల్ తరహాలో ప్రమాణాలతో అభివృద్ధి చెందాలనే దిశగా కార్యాచరణ చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉదయ భోజన పథకాన్ని కచ్చితంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య స్థితి మెరుగుపడేలా పోషకాహారం అందించడమే లక్ష్యమని చెప్పారు. ఈ పథకంలో అందించే పాలను విజయా డైరీ నుంచి సేకరించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ చర్యల ద్వారా విద్యార్థుల హాజరు శాతం పెరగడమే కాకుండా, చదువుపై దృష్టి కేంద్రీకరించే వాతావరణం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. కోర్ అర్బన్ ప్రాంతం మినహా ఇతర నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రవాణా సదుపాయం కల్పించాలని ప్రతిపాదించారు. విద్యుత్ బస్సుల వినియోగంపై సమగ్ర అధ్యయనం చేసి, పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దు చేయడంతో పాటు వసూలైన మొత్తాన్ని తిరిగి పొందేలా కఠిన నిబంధనలు రూపొందించాలని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన సిఫారసులను ప్రజాభిప్రాయం కోసం అధికారిక వెబ్‌సైట్లలో ఉంచి పారదర్శకతను పాటించాలని స్పష్టం

## జపాన్‌లో అధునాతన తయారీ పరిశ్రమ సందర్శన

-రోబోటిక్స్, స్వయంచాలక సాంకేతికతలపై అవగాహన

-పరిశోధనాభివృద్ధి కృషికి ప్రశంసలు

-భవిష్యత్ పరిశ్రమల భాగస్వామ్యాలకు బాటలు

-యోగి ఆదిత్యనాథ్ పరిశీలన



యమనాశి, ఫిబ్రవరి 26 (మన ప్రజాప్రతినిధి): ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జపాన్‌లోని ఫానుక్ కార్పొరేషన్ సంస్థను సందర్శించారు. యమనాశి ప్రాంతంలో ఉన్న సంస్థ ప్రధాన కేంద్రాన్ని పరిశీలించి, ప్రతినిధి డైరెక్టర్, అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యనిర్వాహణ అధికారి కెంజి యమగుచీ తో సమావేశమయ్యారు. సంస్థ కార్యకలాపాలు, ఉత్పత్తి విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. సంస్థలోని ఉత్పత్తి విభాగాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి, రోబోటిక్స్, పారిశ్రామిక స్వయంచాలక సాంకేతికతలు, స్మార్ట్ తయారీ విధానాల్లో జరుగుతున్న అత్యాధునిక పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. భవిష్యత్ పరిశ్రమల రూపురేఖలను నిర్ణయిస్తున్న సాంకేతిక పరిణామాలపై అవగాహన పొందారు. పరిశోధనాభివృద్ధి రంగంపై సంస్థ చూపుతున్న దృష్టి విశేషమని ముఖ్య మంత్రి ప్రశంసించారు. అదే సంస్థను ప్రపంచ స్థాయి ఆధునిక తయారీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టిందని అభిప్రాయపడ్డారు. సాంకేతిక నైపుణ్యాల పెంపు, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక వృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఇలాంటి పరిశ్రమల సందర్శనలు, పరస్పర చర్చలు ఉత్తరప్రదేశ్‌లో ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, తదుపరి తరపు పారిశ్రామిక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తాయని తెలిపారు. భవిష్యత్ పరిశ్రమల అభివృద్ధికి ఈ అనుభవాలు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు.

# పవన్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు



ఆందోల్ నియోజకవర్గం ప్రజాప్రతినిధి ఫిబ్రవరి 26 ఫాస్ట్ న్యూస్ ): ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలో ఫాస్ట్ న్యూస్ రిపోర్టర్ పవన్ సింగ్ ఆధ్వర్యంలో జోగిపేట పట్టణంలో గల పునీత ఆంతో ని వారి ఆరోగ్య కేంద్రంలో వృద్ధ ఆశ్రమంలో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులు అంగవైకల్యం చెవిటి గుడ్డి ఎవరు లేని అనాథలుగా ఉన్నటువంటి వారందరికీ ఆశ్రమంగా నిలిచిన ఆశ్రమ పాస్టర్ కు ముఖ్యంగా అందోల్ మండల్ ఫాస్ట్ న్యూస్ రిపోర్టర్ పవన్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి మధ్యలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా భావిస్తూ వారి మధ్యలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ కార్యక్రమం మాకు ఎవరు లేరు అనకుండా మేం మీకు ఉన్నాము అని ఒక భరోసాను కల్పించే విధంగా ఒక మంచి దృఢ సంకల్పంతో తీసుకున్న యొక్క కార్యక్రమాన్ని సహకరించిన తోటి విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వర్ణ పథకం సాధించిన ఏడవ తరగతి విద్యార్థిని



–నారాయణఖేడ్ డిప్యూటీ కలెక్టర్ చేతుల మీదుగా బహుకరణ

అందోల్ నీయోజకవర్గం //మనప్రజాప్రతినిధిన్యూస్ ఫిబ్రవరి 26:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ హిందీ సేవా సదన్ మహావిద్యాలయ తెలంగాణ హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన విశిష్ట హిందీ ప్రతిభా రత్న పురస్కార్ పోటీ పరీక్షలలో నారాయణఖేడ్ మండల్ హనుమాన్ మందిర్ తండా గ్రామానికి చెందిన విద్యార్థిని ఎన్.ఆదిలక్ష్మి ఏడవ తరగతి వాటికన్ హై స్కూల్ నారాయణఖేడ్ డివిజన్ స్థాయిలో స్వర్ణ పథకం సాధించినట్లు తెలంగాణ హిందీ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు కే రామచందర్ తెలిపారు. నారాయణఖేడ్ డిప్యూటీ కలెక్టర్ ఉమా హారతి చేతుల మీదుగా బహుకరిం చారు. నారాయణఖేడ్ డివిజన్ స్థాయిలో స్వర్ణ పథకం సాధించినందుకు పాఠశాల యాజమాన్యం, విద్యార్థిని తల్లితండ్రులు, సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో వాటికన్ హై స్కూల్ ప్రిన్సిపాల్, తెలంగాణ హిందీ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

# "కేశిరెడ్డిపల్లిలో 'సంధ్య బయోటెక్' కర్మాగారానికి భూమి పూజ



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజక వర్గం :జనగామ నియోజకవర్గం,బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో "సంధ్య బయోటెక్ వ్యవసాయ ఉత్పత్తుల కర్మాగారం" ప్రారంభోత్సవానికి భూమి పూజ ఘనంగా నిర్వహించారు.యువ పారిశ్రామికవేత్త ఇమ్మడి హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు గంగ భవాని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గంగ భవాని రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో యువతకు విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని,స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారం తగ్గిపోతూ,పంటల నాణ్యత దెబ్బతింటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అనుసరించడం ద్వారా రైతులకు అధిక లాభాలు, వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని వివరించారు. ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రోత్సహించడం సమాజానికి ఆరోగ్య భద్రతను అందించే దిశగా ముఖ్యమైన అడుగని చెప్పారు.ఇమ్మడి హరీష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలోనే నాణ్యమైన సేంద్రీయ ఉత్పత్తులు తయారు చేసి రైతులకు మంచి ధరలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు,రైతుల ఆదాయం పెంపొందించడమే కర్మాగారం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో అభి గౌడ్,రాష్ట్ర కిసాన్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ నిడికొండ శ్రీనివాస్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి,ఉప సర్పంచ్,గ్రామస్తులు పాల్గొన్నారు

# సామాజిక న్యాయం కోసం సూరంపల్లిలో ప్రజల ఐక్య నిరసన




(మనప్రజాప్రతినిధి ఫిబ్రవరి 26):సూరంపల్లి, ఫిబ్రవరి 26:నాగర్ కర్నూల్ మండలంలో జరిగిన కుమ్మెర జాతర సంఘటనలను ఖండిస్తూ సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని సూరంపల్లి గ్రామంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో భారీగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.సామాజిక వర్గాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. శాంతి భద్రతలను కాపాడుతూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధరి సప్న స్వామి ఉప సర్పంచ్ తాటి సాయి మరియు వార్డు సభ్యులు మరియు,సంఘాల నాయకులు, యువత, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# లారీ బోల్తా డ్రైవర్ మృతి






మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 26:లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన గురువారం చేగుంట మండల పరిధిలోని పొలంపల్లిమెదక్ రోడ్డులో చోటుచేసుకుంది. చేగుంట ఏఎస్ఐ బిక్యా నాయక్ తెలిపిన వివరాల ప్రకారండ హైదరాబాద్ నుంచి చేగుంట మీదుగా చిన్న శంకరంపేటలోని రాధ స్టీల్ కంపెనీకి లోడ్‌తో వెళ్తున్న లారీ పొలంపల్లి శివారులోని పేపర్ మిల్లు సమీపంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో డ్రైవర్ మితిలేష్ (35) అక్కడికక్కడే మృతి చెందాడు. క్లీనర్ ప్రాణాలతో బయటపడ్డాడు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

# అర్జున పట్ల గ్రామంలో అక్రమ ఇసుక రవాణా






మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజక ౕవర్గం:జనగామ నియోజకవర్గం, చేర్యాల మండలం,అర్జున పట్ల గ్రామంలో అనుమతులు తేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు చేర్యాల ఎస్ఐ జి.అపూర్వ రెడ్డి తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..గురువారం మండలంలోని అర్జున్ పట్ల గ్రామశివారు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే సహించమని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అలాగే గంజాయి, మత్తుపదార్థాల జోలికి యువత వెళ్లవద్దని,ఎవరైనా గంజాయి కానీ మత్తు పదార్థాలుగాని అమ్మడం గాని కొనడం గాని చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మర్మాముల గ్రామంలో....
## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, మద్దూరు మండలం,మర్మాముల హామ్లెట్ గ్రామం బంజర లో ఇండ్ల సిద్ధరాజా ఇంటి నుండి చిగుళ్ల లక్ష్మణ్ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆలేటి విష్ణు,మహిళా శాఖ అధ్యక్షురాలు తిరుమలమ్మ,వార్డు మెంబర్లు సరితా సుధాకర్ రెడ్డి,స్వాతి మైపాల్,లావణ్య చంద్రమౌళి,యూత్ అధ్యక్షులు తిరుపతి, గ్రామస్తులు,మరియు యువకులు,గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన లో మహిళలకు సముచిత స్థానం
## మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 26,:మహిళలకు సముచిత స్థానం ప్రజాపాలన ప్రభుత్వం కల్పిస్తుందని చందాయిపేట్ గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా అన్నారు.సోమవారం చేగుంట మండలం పరిధిలోని చందాయిపేట్ గ్రామంలో రెండు మహిళా సమైక్య భవన నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన 20 లక్షలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమస్యకు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం అడుగులు వేస్తుందని ప్రజలందరూ సంపూర్ణ మద్దతు తెలియజేయలని సూచించారు. ఈ కార్యక్రమం ఉపసర్పంచ్ పబ్బ నాగేష్ గుప్తా, పంచాయతీ సెక్రటరీ కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,వార్డ్ మెంబెర్స్, మధు యాదవ్, మధు,మంగ రామగౌడ్, సి సి స్వామి, వి ఓ లీడర్ లు లావణ్య, అరుణ జ్యోతి, వి ఓ ఏ, స్వామి, కవిత,గ్రామస్తులు బాస రాజు, ఎల్లమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# టక్టర్ బోల్తా డ్రైవర్ మృతి





మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 26, మసాయిపేట్ మండలం బొమ్మారం గ్రామానికి చెందిన మెట్టెల నాగరాజు (36) తన యొక్క ట్రాక్టర్ పై రైల్వే ట్రాక్ పనులకు వాటర్ సప్లై చేస్తుండగా ప్రమాదవశాత్తు టాక్టరు, ట్యాంకర్ బోల్తాపడగా బలమైన గాయాలు తాగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినాడు,ఇట్టి విషయంలో మృతుని తండ్రి మట్టెల నర్సిములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి



అక్కన్నపేట ఫిబ్రవరి//మన ప్రజాప్రతినిధి. 26:అక్కన్నపేట మండలం రేగొండ గ్రామానికి చెందిన కళ్లెం సంపత్ కుమారుడు కళ్లెం శ్రీనివాస్ దంపతుల రిసెప్షన్ కు చిగురుమామిడి మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు గీకురు రవీందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు గ్రామ సర్పంచ్ గంగరబోయిన వనేష్, పంచాయతీ కార్యదర్శి గుగులోతు లలిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక
శుక్రవారం ఫిబ్రవరి 27 2026


# ప్రాణాలు కాపాడిన కానిస్టేబుళ్లకు ఎస్పీ అభినందనలు నగదు బహుమతి ప్రదానం




మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి ,26:విధి నిర్వహణలో సమయస్ఫూర్తిని ప్రదర్శించి, అమూల్యమైన ప్రాణాలను కాపాడిన కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రత్యేకంగా అభినందించారు. సాహసోపేతంగా వ్యవహరించిన కానిస్టేబుళ్లగంగరాజు, అనిల్‌లకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులను అందజేసి సత్కరించారు.సమయస్ఫూర్తితో ప్రాణరక్షణ ఇటీవల జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో ఈ కానిస్టేబుళ్లు అత్యంత కీలకంగా వ్యవహరించారు: వేములవాడ తిప్పపూర్ బస్టాండ్ వద్ద ఓ వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్లగా, కానిస్టేబుల్ గంగరాజు తక్షణమే స్పందించి సీపీఆర్ నిర్వహించారు. దీనివల్ల ఆ వ్యక్తి ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు.వాగులో దూకి రక్షణ తంగళ్ళపల్లి వద్ద మానేరు వాగులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని కానిస్టేబుళ్లు గంగరాజు, అనిల్‌లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నీటిలోకి దూకి క్షేమంగా బయటకు తీసుకువచ్చారుఎస్పీ ప్రశంసలుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల ప్రాణరక్షణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారిని ధైర్యసాహసాలతో కాపాడిన సిబ్బందిని చూసి గర్విస్తున్నానని, ఇదే సేవాభావంతో ప్రతి ఒక్కరూ తమ విధులను నిర్వర్తించాలని ఆయన సూచించారు

# జనగామ జిల్లా నూతన కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం, జనగామ జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా బాధ్యతల స్వీకరణ.జనగామ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రిజ్వాన్ బాషా షేక్ బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో జీహెచ్ఎంసీ, కుత్బుల్లాపూర్, జోనల్ కమిషనర్ (2014 కేడర్ ఐఏఎస్ అధికారి) సందీప్ కుమార్ ఝా నూతన కలెక్టర్‌గా నియమితులయ్యారు. జనగామ జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా గురువారం మధ్యాహ్నం బాధ్యతలను స్వీకరించారు.



# పదవ తరగతి విద్యార్థులకు మకిలి నవీన్ ప్రోత్సాహం

మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, కొమురవెల్లి మండలం, గురువన్నపేట గ్రామంలో గురువారం రోజున జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థు లకు ప్యాడ్స్ మరియు పెన్నులు ఇచ్చి పరీక్షలకు ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి చాలా కీలకమైనది కావున విద్యార్థులు సమయం వృధా చెయ్యకుండా బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జహంగీర్ గౌడ్, కిషన్,ఉపాధ్యాయులు రాజు,మల్లి కార్జును, గిరిబాబు,రమేష్, భిక్షపతి,కవిత,తదితరులు పాల్గొన్నారు.




# బండి సంజయ్ గారు.. ఆ 10 లక్షల బాకీ ఎప్పుడు తీరుస్తారు?
## మాజీ కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ డిమాండ్



మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల ఫిబ్రవరి ,26:ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విఫలమయ్యారని సిరిసిల్ల మున్సిపాలిటీ 10వ వార్డు మాజీ కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఘాటైన విమర్శలు చేశారు. గత ఎన్నికల సమయంలో సిరిసిల్ల చిన్న బోనాల్లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి 10 లక్షలు ఇస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారని, కానీ రెండేళ్లు గడిచినా ఆ నిధులు మంజూరు చేయలేదని నాగరాజు గౌడ్ పేర్కొన్నారు.తన వార్డు పరిధిలోని బూత్‌లలో 80% పైగా ఓట్లు వేయించి అత్యధిక మెజార్టీ అందించామని, ప్రజలు తమ బాధ్యత నెరవేర్చినా.. మంత్రి మాత్రం మొహం చాటేస్తున్నారని ఆరోపించారు.హిందూ ధర్మం పేరుతో రాజకీయం చేసే సంజయ్ గారు, అదే హిందూ దేవాలయ నిర్మాణానికి ఇచ్చిన మాట తప్పడం ఆయన రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.“ఓట్ల కోసం దేవాలయం పేరు వాడుకుని, గెలిచిన తర్వాత మర్చిపోవడం విశ్వాసఘాతుకం. మీరు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే 10 లక్షలు మంజూరు చేయాలి.ఈ నిధుల మంజూరుపై స్పందించడానికి మంత్రికి 10 రోజుల గడువు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ఇకపై కాలయాపన సహించబోమని హెచ్చరించారు

# రాంపల్లి, మార్పడగా గ్రామాలను సందర్శించిన (NIRD)బృందాము



మనం ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :గురువారం రోజు కొండపాక మండలం లోని రాంపల్లి, మార్పడగా గ్రామాలలోని పంజాబ్ ఉత్తరాఖండ్‌లిఒడిశాలిదాద్రనగర్ హవేలీలిమహారాష్ట్ర లిలడఖ్ రాష్ట్రాలకి సంబంధించిన అధికారులు ((NIRD)) నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ రూరల్ డెవలప్మెంట్ బృందం గ్రామాలలో ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన ఫారం పాండ్, డంపింగ్ షెడ్,శ్మశానవాటిక,ఫీడర్ ఛానెల్, నర్సరీ,ఆయిల్ పామ్ ప్లాంటేషన్,కమ్యూనిటీ గొర్ల షెడ్లు,రైతు వేదిక పనులను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.టీం లీడర్లు దిగంబర్, సోనల్ మోబర్ రాయ్ ఆధ్వర్యంలో పనులు చూడటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో NIRD నుండి వచ్చిన అధికారులు,వీణా వెంకటేశ్వర్లు ,జుజ, ప్లాంటేషన్ మేనేజర్,DTC ,టెక్నికల్ అసిస్టెంట్లు,SBM కోఆర్డినేటర్ చెన్నారెడ్డి,మర్పడగ సర్పంచ్ బాలరాజు, రాంపల్లి సర్పంచ్ బొమ్మ మల్లయ్య , మార్పడగా,రాంపల్లి గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మర్మాముల గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం, మద్దూరు మండలం, మర్మాముల గ్రామంలోని మొదటి వార్డు గాజుల యాదగిరి ఇంటి నుండి నూకల వీరయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం కొరకు గ్రామ సర్పంచ్ శ్రీ సుందరగిరి సత్యనారాయణ గౌడ్, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అలాగే రానున్న ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్,పంచాయతీ సెక్రటరీ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆలేటి విష్ణు,మహిళా శాఖ అధ్యక్షురాలు తిరుమలమ్మ,వార్డు మెంబర్లు సరితా సుధాకర్ రెడ్డి,స్వాతి మైపాల్,లావణ్య చంద్రమౌళి,యూత్ అధ్యక్షులు తిరుపతి, గ్రామస్తులు,మరియు యువకులు, గ్రామ

# మహిళల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంటుంది
## ఫిర్యాదు అందిన వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం
## త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మి బాబు




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :ఖమ్మంపల్లి గ్రామనికి చెందిన వివాహిత పై ఈ నెల 23వ తేదీన అదే గ్రామానికి చెందిన బట్టా విష్ణు వయస్సు 33సంవత్సరాలు గల అతను ఇంట్లో ఎవరు లేని సమయంలో వెళ్లి ఆమె ఫోన్ నెంబర్ ఇవ్వుమంటూ బలవంతంగా ఆమెపై అత్యాచారయత్నం చేయబోయాడని, అతని నుండి తప్పించుకుని బయటకు వెళ్లడానికి ప్రయత్నించగాఆమెను కదలకుండా గట్టిగా పట్టుకోగా బూతు మాటలు తిడుతూ నోరు ముసాడని, అతని నుండి తప్పించుకొని వచ్చిబాధితరాలు స్థానిక త్రిటౌన్ లో కంప్లైంట్ ఇవ్వగా నిందితున్ని పట్టుకొని గురువారం రోజు కోర్ట్ లో హాజరు పరిచామని, న్యాయస్థానం అతనికి 14 రోజుల రిమాండ్ విధించినట్టు త్రీటౌన్ సీఐ లక్ష్మీ బాబు తెలిపారు.ఈ సందర్భంగా సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మీబాబు మాట్లాడుతూ మహిళలు ఏదైనా వేధింపులు, బెదిరింపులు లేదా ఇతర సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలని,ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి మహిళా షీ టీం సిబ్బంది నేరుగా బాధితురాలి వద్దకు వెళ్లి సమస్యను వివరంగా తెలుసుకొని, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. బాధితురాలి గోప్యతను కాపాడుతూ, ఆమెకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుంది.మహిళలు ఎటువంటి భయాందోళనలు లేకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు అందిన వెంటనే చట్టపరమైన కఠిన చర్య

# సిఎంఓ అధికారిగా నటిస్తూ మోసాలు నిందితుడి అరెస్ట్




మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి,26:ముఖ్య మంత్రి కార్యాలయ అధికారిగా చలామణి అవుతూ ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్న రాయబండి సూర్య ప్రకాష్ అనే వ్యక్తిని బోయినపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను వేములవాడ అదనపు పోలీసు సూపరింటెండెంట్ రుత్విక్ సాయి వెల్లడించారు.హయత్‌నగర్ ప్రాంతానికి చెందిన సూర్య ప్రకాష్, గుర్రపు పందేల వ్యసనానికి బానిసయ్యాడు. సులభంగా డబ్బు సంపాదించేందుకు అధికారుల చరవాణి సంఖ్యలు సేకరించి, తాను ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మాట్లాడుతున్నానని, డబ్బులు ఇవ్వకపోతే ఇబ్బందులు తప్పవని బెదిరించేవాడు. ఇటీవల మిడ్ మానేరు అధికారి రఘుపతిని డబ్బులు డిమాండ్ చేయగా, ఆయన పోలీసులను ఆశ్రయించారు. నిందితుడు నేరుగా డబ్బు తీసుకోవడానికి కోదురుపాక వస్తుండగా పోలీసులు మాటు వేసి పట్టుకున్నారు. నిందితుడిపై ఇప్పటికే పలు జిల్లాల్లో పదికి పైగా కేసులు ఉన్నాయి.సమర్థవంతంగా పనిచేసి నిందితుడిని పట్టుకున్న పోలీసు బృందాన్ని ఉన్నతాధికారి అభినందించారు

# పల్లె చెరువు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న 19 వ వార్డు కౌన్సిలర్ బత్తుల స్వరూప రవీందర్

హుస్నాబాద్ ఫిబ్రవరి// మన ప్రజాప్రతినిధి. 26):హుస్నాబాద్ లోనిఆరేపల్లి నుండి కొండాపూర్ దారిలో గల పల్లె చెరువు అభివృద్ధి పనులను గురువారం రోజున హుస్నాబాద్ మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ బత్తుల సరూప రవీందర్ పరిశీలించి జరుగుతున్న అభివృద్ధి పనులకు సూచన చేశారు. చెరువు కట్ట వెడల్పులో భాగంగా పక్కన నిర్మించిన సిమెంటు గోడతోపాటు కట్టమీద ఉన్నటువంటి ముళ్ళపదలు చెట్లు తొలగించి కట్టను పటిష్టం చేసే కార్యక్రమం అక్కడ కొనసాగుతున్నది. గతంలో మూడు మీటర్లు నటువంటి కట్ట వెడల్పును 6 మీటర్ల నర వెడల్పుతో నేటి అవసరాలను తీర్చే విధంగా నిర్మాణం అవుతున్నటువంటి కట్ట ఆధునీకరణ పనులను పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. చెరువు కట్ట ఆధునికీకరణతో పాటు కట్ట మట్టి రోడ్డుపైకి రాకుండా తగిన ఏర్పాటు చేస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ చెరువు అభివృద్ధి పనులకు గాను రాష్ట్ర బీసీ రోడ్డు రవాణా శాఖ మంత్రి గౌరవ శ్రీ పొన్నం ప్రభాకర్ 2కోట్ల 79లక్షల నిధులను మంజూరు చేసినందుకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు 19వ వార్డుకు సంబంధించిన యూత్ పాల్గొన్నారు.



# భార్య ప్రియుడ్ని కాల్చిచంపిన వ్యక్తి లొంగుబాటు

లక్నో, ఫిబ్రవరి 26 (మనప్రజాప్రతినిధి): ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మీరట్లో సంచలన హత్య జరిగింది. భార్య ప్రియుడిని ఒక వ్యక్తి కాల్చిచంపి, అనంతరం పోలీసులకు లొంగిపోయిన ఘటన కలకలం రేపింది. బుధవారం మధ్యాహ్నం మీరట్ నగరంలోని రామ్‌రాజ్ రద్దీ మార్కెట్ ప్రాంతంలో బైక్‌పై వెళ్తున్న 28 ఏళ్ల సురేంద్ర అలియాస్ సునీల్‌పై ముసుగు ధరించిన వ్యక్తి కాల్పులు జరిపి అక్కడికక్కడే హతమార్చాడు. కాల్పుల అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనతో మార్కెట్ ప్రాంతంలో భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు

# పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణం చేయవద్దు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: ప్రయాణికులకు తెలియజేసిన సూర్యపేట ట్రాఫిక్ ఎస్సై సాయిరాం సూర్యాపేట పట్టణ ఎస్సై మహేందర నాథ్.అరైవ్‌బిఅలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణం కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పట్టణ ఎస్సై లు సాయిరాం మహేందర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడమే పోలీస్ శాఖ లక్ష్యమని ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కకూడదని కోరారు.

# మంగళగిరిలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిలకు  శిక్షణ తరగతులు



ఆముదాలవలస, ఫిబ్రవరి26:నియోజకవర్గ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ లకు రెండు రోజులు ట్రైనింగ్ ప్రోగ్రాం మంగళగిరి లో జరిగింది.గురు,శుక్రవారం లలో జరుగుతున్న రాజకీయ పార్టీల నేతలు మాత్రం తమ తమ నియోజకవర్గ స్థాయిలోను నాయకులు తో అవగాహనా శిక్షణ పొందిన తరువాత కాలంలో రాజకీయ నాయకులు పార్టీలతోపాటు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నకు ఆముదాలవలస నియోజకవర్గం నుండి మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ ప్రతినిధి మరియు స్టేట్ లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ , స్టేట్ మార్క్ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, రాష్ట్ర కలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనకట్ట బోర్డు అధ్యక్షులు సనపల డిల్లేశ్వరరావు ,కూన సత్యాన్నారాయణ సరుబుజ్జిలి మండల టిడిపి అధ్యక్షులు అంబల్ల రాంబాబు, పొందూరు మండల టిడిపి అధ్యక్షులు చిగురుపల్లి రామ్మోహన్రావు , బూర్జ మండల టిడిపి నాయకులు పి సీతబాబు, టీడీపీ నాయకులు  పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేరేడుచర్ల చైర్మన్ వైస్ చైర్మన్ లకు ఘనంగా సన్మానం



నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):నేరేడుచర్ల మండల పరిధిలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పార్టీల కతీతంగా నూతనంగా ఎన్నికైన నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ కొనతం చిన్న వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి మరియు కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ, పట్టణాభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు కొణతం లచ్చిరెడ్డి, పంగ శ్రీను, గోపగాని మారయ్య గౌడ్, లావుడియా శ్రీను నాయక్, బాండవత్ రామారావు నాయక్, నందిపాటి హిందూజా, జింకల భాస్కర్, కాలం సైదులు, కాలం నాగయ్య, కట్ట వెంకటరెడ్డి, చిలక బాబు, హరిబాబు, ఆరే సైదులు, జక్కన్న, గోవిందు, రాములు, సీతారాములు, భరత్, జయకృష్ణ, నాగరాజు, యలమంద, సుబ్బారెడ్డి, పొలకట్ల శీను తదితరులు పాల్గొన్నారు

# హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగోన్నతి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా : ఎస్పీ కార్యాలయం సూర్యాపేట జిల్లా కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న కె.విద్యాసాగర్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు.  ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ప్రమోషన్ పొందిన  హెడ్ కానిస్టేబుల్ ను ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ  మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలుకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ  కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారుఎస్పీ తో పాటు పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ సిబ్బంది వున్నారు.

# దమ్మక్కపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ : దమ్మక్కపల్లి గ్రామంలో మండల ప్రజాపరిషత్ పాఠశాలలో గురువారం రోజు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగాపాల్గొన్న మండల నోడల్ అధికారివిఠల్,పాఠశాలప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ పాత్ర పోషించిన విద్యార్థులను అభినందించారు , అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాముఖ్యతతో పాటు, ఉపాధ్యాయ వృత్తిలో ఉండే ఇబ్బందులను అర్థం చేసుకోవడమే కాకుండా, చక్కటి విద్యార్థులుగా తయారు కావడానికి, జీవితంలోఉన్నత మెట్లు ఎక్కడానికి ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఎంతగానో దోహదపడుతుంది అన్నారు. ఈ పరిపాలన దినోత్సవం లో డీఈఓ గా కళ్యాణి, ఎంఈఓ గా రిషిత్, ఎంఎన్ఓ గా శివాని, హెచ్ఎం గా మహేష్ వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిలో ఇద్దరికి జైలు శిక్ష మరియు జరిమా




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:సూర్యాపేట జిల్లా కేంద్రం ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురిలో  ఒకరికి 4 రోజులు, ఇంకొకరికి 2 రోజుల జైలు శిక్ష, జరిమానాలి మరియు మరో ఇద్దరికి జరిమానాలి సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాంలి తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పలు  ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన నలుగురినిలి గురువారం రోజు 26-02-2026 కోర్టులో హాజరుపర్చగా ఒకరికి 4 రోజుల జైలు శిక్ష, ఇంకొకరికి 2 రోజుల జైలు శిక్ష & ఒక్కొక్కరికి రూ.2,500/- చొప్పున జరిమానాలి మరియు  మరో ఇద్దరికిలి కలిపి రూ.3,000/- జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి గోపు రజితలి గారు తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు.  జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్,  ఆదేశాల మేరకులి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు... పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# ఐసిడిఎస్, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి కళాజాతర




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ : దుద్దెడ గ్రామంలోబుధవారం రోజు రాత్రి ఐసిడిఎస్, రిలయన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మిద్దె శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు మన ఊరు మన అంగన్వాడి కళా జాతర ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తు, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకచ్చితంగా అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉండేటట్లుగా పేరెంట్స్ కు అవగాహన కల్పించడంతోపాటు. అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు నిర్భంద విద్య అనేది లేకుండా, ఆటపాటలతో కూడిన విద్యను అందివ్వడం అనే ముఖ్య ఉద్దేశంతోపిల్లలకు స్వేచ్ఛతో కూడిన ఆటలు, కథల ద్వారా మానసికంగా వారిమేదడు అభివృద్ధిచెందే విధంగాఉంటుందని ఈ కళాజాతర ప్రోగ్రాం ద్వారా చెప్పడం జరుగుతుంది అన్నారు. గర్భిణీ అయినప్పటి నుంచి బిడ్డకు ఐదు సంవత్సరాలు నిండే వరకు అంగన్వాడీ కేంద్రంలోఅందించే వివిధ రకాల సేవలగురించి తెలిపారు.

# ఇందిరా పార్క్ వద్ద జరగనున్న నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు



నేరేడుచర్ల( మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):ఈనెల 27వ తేదీన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మరియు బిసి పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జరగనున్న నిరాహార దీక్షకు బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడుతూ..... బడ్జెట్లో బీసీలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా మన హక్కుల సాధన కోసం మరియు సామాజిక న్యాయం కోసం బీసీ ఇంటిలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ టీ చి చిరంజీవులు నాయకత్వంలో జరగనున్న నిరాహార దీక్షలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకత్వం కూడా పాల్గొననున్నదని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన 21 హామీలలో ఇంతవరకు ఏ ఒక్కటి పూర్తిగా నెరవేరలేదని ముఖ్యంగా ప్రతి బడ్జెట్లో బీసీల సంక్షేమ కోసం 20 వేల కోట్ల రూపాయలు కేటాయించి ఐదు సంవత్సరాల లోగా లక్ష కోట్ల రూపాయల బీసీల అభివృద్ధికి ఖర్చు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు కేవలం 20000 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని అందులో సగం మాత్రమే ఖర్చు పెట్టారని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసి ఆ ఖర్చు కూడా బీసీ పద్దులోనే రాశారని ఇలా బీసీలను మోసం చేయడం తగదని ఆయన అన్నారు  మార్చి 20వ తేదీ తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో గత మూడు సంవత్సరాలుగా కేవలం పదివేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారని ఇప్పటికీ 60 వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉన్నదని అందువల్ల మిగిలిన 50 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్లో కేటాయించి బీసీ యువతకు,,  బీసీ భద్రతకు ఆ నిధులు కేటాయించాలని ఆయన సూచించారు  ప్రజలందరిని సమదృష్టితో చూసి వారి అభ్యున్నతికి పాటుపడాల్సిన పాలకులు , రాజకీయంగా స్థానిక ఎన్నికల్లో 33% ఉన్న రిజర్వేషన్లు కేసీఆర్ 22 శాతాన్ని తగ్గిస్తే నేటి ప్రభుత్వం దాన్ని 17 శాతం తగ్గించడం శోచనీయమని అయినప్పటికీ బీసీలు 60 శాతానికి పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం వారి చైతన్యానికి ఉదాహరణ అని ఇదే చైతన్యాన్ని కొనసాగిస్తూ స్థానిక సంస్థల్లో 42 శాతం పార్లమెంటులో 50% రాజకీయ రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు ఆయన వెంట గురుమూర్తి, వెంకటరమణ నాగమణి పద్మావతి ఉన్నారు

# సామాజిక న్యాయం కోసం సూరంపల్లిలో ప్రజల ఐక్య నిరసన




(మన ప్రజా ప్రతినిధి ఫిబ్రవరి 26):సూరంపల్లి, ఫిబ్రవరి 26:నాగర్ కర్నూల్ మండలంలో జరిగిన కుమ్మెర జాతర సంఘటనలను ఖండిస్తూ సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని సూరంపల్లి గ్రామంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో భారీగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.సామాజిక వర్గాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. శాంతి భద్రతలను కాపాడుతూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధరి సప్న స్వామి ఉప సర్పంచ్ తాటి సాయి మరియు వార్డు సభ్యులు మరియు,సంఘాల నాయకులు, యువత, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక


# గౌరవెల్లితో పాటు గండిపెల్లి ప్రాజెక్టు పూర్తికి సరిపడ నిధులు కేటాయింపుకు

## సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.



హుస్నాబాద్ ఫిబ్రవరి //మన ప్రజా//ప్రతినిధి.26:హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించే లక్ష్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం జల యజ్ఞంలో భాగంగా చేపట్టడం జరిగింది.నాడు ఈప్రాంతానికి శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న చాడ వెంకటరెడ్డి గౌరవెల్లి, గండిపల్లి,తోటపల్లి రిజర్వాయర్, నిర్మాణానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చేత 2007లో శంకుస్థాపన చేయించడం జరిగిందని అప్పటి నుండి గండి పెల్లి, గౌరవెల్లి సత్వరపూర్తికై అనేక విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వాలు భూసేకరణ చేయడానికి, ప్రాజెక్టుల నిర్మాణానికి విడతల వారిగా అరకొర నిధులు కేటాయించడంతో అవి పూర్తి కాలేదని సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి గురువారం నాడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.గత ప్రభుత్వాల హయాంలోనే గండిపల్లి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ జరిగినప్పటికీ నిధులు కేటాయించనందు వలన 40 శాతం మాత్రమే పనులు పూర్తి కాబడింది. గండిపల్లి రిజర్వాయర్ ద్వారానే అక్కన్నపేట మండలంలోని ఎక్కువ గ్రామాలకు 14 వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందనిగౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ అనుమతులు, న్యాయ పరమైన చిక్కులు,భూసేకరణ లంటి వాటిపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్కుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష చేసి ప్రాజెక్టు పనుల పురోగతికి ముందడుగు వేయడం శుభసూచికం.కాని అట్టి సమావేశంలో చాలా కాలంగా గండిపల్లి రిజర్వాయర్ ప్రస్తావన లేకపోవడం బాధాకరంగా ఉందని చాడ వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.ఇట్టి ప్రాజెక్టు పూర్తికి ఇప్పటికే 660 ఎకరాలకు గాను 300 ఎకరాలు భూమిని సేకరించబడిందని మిగతా భూమిని సేకరించాల్సివుందని గండిపల్లి ప్రాజెక్టు ద్వారా మాత్రమే శ్రీరాంసాగర్ వరద కాలువ పూర్తి లక్ష్యం నెరవేరుతుందని ఇప్పటి వరకు పనులు చేపట్టిన గండిపల్లి రిజర్వాయర్ ఏజెన్సీ ద్వారా పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టవల్సివుందని సిఎం కు రాసిన లేఖలో పేర్కొన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టు తో పాటు గండపల్లి రిజర్వాయర్ పూర్తి చేయడానికి ప్రత్యేకంగా 100 కోట్ల నిధులు మంజూరి చేసి యుద్ధ ప్రాతిపదికన రిజర్వాయర్ను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరుతూ రాష్ట్ర మంత్రులు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీరాం సాగర్ చీఫ్ ఇంజనీర్ లకు చాడ వెంకటరెడ్డి లేఖలు రాశారు.

# చత్రపతి శివాజీ మహనీయుల విగ్రహ ఆవిష్కరణ



హుస్నాబాద్ ఫిబ్రవరి//మన ప్రతినిధి 26):సిసిపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ చేయకుండా అధికారులు చేసే ఇబ్బందులపై కేంద్రమంత్రి బండి సంజయన్న గారిని ఈరోజున కలిసిన కోహెడ మండల బిజెపి శ్రేణులు కోహెడ మండలం చెంచెల్ చెర్వుపల్లి గ్రామంలో పార్టీలకు అతీతంగా అరే క్షత్రియులు మెన్ రోడ్డుపై ఏలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజి విగ్రహం ఆయన జయంతి రోజున విగ్రహావిష్కరణ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకొన్న ఏ మహనీయుల విగ్రహాలకు లేని 2013 ఫిబ్రవరి 18 సుప్రీంకోర్టు గైడెలెన్స్ ఒక్క ఛత్రపతి శివాజీ విగ్రహాల మీద అధికారులు విగ్రహావిష్కరణ చేయకుండా అడ్డుకొని నోటీసులు పంపిస్తున్న విషయాలనుఈరోజున కరీంనగర్ లో కేంద్రమంత్రి బండి సంజయన్న గారిని అరే క్షత్రియ కులస్తులతో కలిసి సిసిపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ విషయాలపై క్లుప్తంగా తెలియజేసి విగ్రవిష్కరణ కార్యక్రమం చేయించాలని రావాలని కోరిననిర్వహకులకు మండల బిజెపి శ్రేణులకు కేంద్రమంత్రి ఏ మహనీయుల విగ్రహాలైన ఏర్పాట్లు చేస్తున్న సందర్భంలో వివిధ పార్టీలు కానీ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ మహనీయులపై గౌరవంతో చూసి చూడనట్లుగా వ్యవహరించి సహకరించి అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేయవద్దని తెలియజేస్తూ విగ్రవిష్కరణ విషయంలో ఇలాగే మెండిగా వ్యవహరిస్తే అవసరమైతే నేనే సిసిపల్లి గ్రామానికి వచ్చి ఛత్రపతి శివాజీ విగ్రవిష్కరణ చేస్తానని భరోసా కల్పించారురొడ్డు పై విగ్రహాల ఏర్పాట్లలో 2013 సుప్రీంకోర్టు గైడెలెన్స్ ఉన్నప్పటికీ నేటివరకు కోహెడ మండలంలోని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాట్లు చేశారో అలాగే ఈ మహనీయుడు ఛత్రపతి శివాజి విగ్రహానికి కూడా అలాగే అవిష్కరించేందుకు ప్రభుత్వ అధికారులు ఇబ్బందులు చేయకండని చేతులు జోడించి వేడుకొంటున్నామని ఖమ్మం వేంకటేశం, జాలిగం రమేష్ లు కోరారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం, బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ తో పాటుగా మైసంపల్లి, విజయ్ నగర్ కాలని గ్రామాల బిజెపి సర్పంచ్ లు పకీడే సంపత్, కాతం అమూల్యరాజశేఖర్ రెడ్డి, టికెపి మాజీ సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, కోహెడ 1. వార్డు మెంబర్ కట్ట ప్రవీణ్, సిసిపల్లి బిజెపి బూత్ అధ్యక్షుడు తిమ్మాపురం శ్రీనివాస్, అరే క్షత్రియ సంఘం అధ్యక్షుడు కొల్లూరు పెంటయ్య, గౌరవ అధ్యక్షుడు ఒజ్జపల్లి శ్రీనివాస్, నాయకులు కందిగాయ చందర్ రావ్, చీమలపాటి శ్రీకాంత్, అరెక్షత్రియ కుల సంఘం నాయకులు తదితరులున్నారు

# రోడ్డు ప్రమాదాలను నివారించడానికి... ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:బోనకల్ పోలీస్ స్టేషన్ ఖమ్మం వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో బోనకల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ క్యాంపెయిన్2026" (ఫేజ్2) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా ఏసీపి వాహనదారులకు రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాలు, కుటుంబాలపై పడే ప్రభావం, చట్టపరమైన చర్యలు, ప్రాణనష్టం వంటి అంశాలను నొక్కి చెప్పారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారితీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు ప్రయాణికులు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ వాడకం, సిగ్నల్ జంపింగ్, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్ నివారించాలన్నారు. ఎల్లప్పుడూ ఎడమ వైపున ఉంటూ, జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలని తెలిపారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మధు , ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు వ్యవసాయ విస్తరణ అధికారి -శ్రీలత



హుస్నాబాద్ ఫిబ్రవరి//మన ప్రజా //ప్రతినిధి. 26):అక్కన్నపేట మండలంలో గండిపల్లి రెవెన్యూ గ్రామం నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (చీవీచీఖీ)పథకానికి ఎంపిక కావడం జరిగింది .ప్రకృతి వ్యవసాయం లో భాగంగా గురువారం హతిరం తండాలో ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రకృతి వ్యవసాయం కోసం జాతీయ మిషన్ (చీవీచీఖీ)ను ప్రారంభించింది. రసాయనిక వ్యవసాయం నుండి సేంద్రియ వ్యవసాయానికి మారడానికి రైతులను ప్రోత్సహించడం ఈ మిషన్ లక్ష్యం.దీనివల్ల సేంద్రియ వ్యవసాయం నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు పర్యావరణాన్ని రక్షిస్తుంది.రసాయనిక ఎరువులు మరియు పురుగునాశకాల వినియోగాన్ని తగ్గిస్తుంది, రైతుల ఖర్చులను తగ్గిస్తుంది.సేంద్రియ ఉత్పత్తులకు ఎక్కువ డిమాండ్ ఉండటంతో, రైతులు ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చు.సేంద్రియ వ్యవసాయం ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తుంది, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.ప్రకృతి వ్యవసాయం కోసం జాతీయ మిషన్ రైతులకు సాంకేతిక సహాయం, ఆర్థిక సహాయం మరియు మార్కెటింగ్ సహాయాన్ని అందిస్తుంది. ఈ మిషన్ భారతదేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి మరియు రైతుల జీవితాలను మెరుగుపరచడానికి కృషి చేస్తోంది.ఇది పర్యావరణ అనుకూలమైనది, ఆర్థికంగా సుస్థిరమైనది మరియు ఆరోగ్యకరమైనది. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా, మనం భారతదేశంలో స్థిరమైన వ్యవసాయాన్ని సాధించవచ్చు మరియు రైతుల జీవితాలను మెరుగుపరచవచ్చునీ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గారు బానోతూ ప్రమీల-సోమ ,కార్యదర్శి సంపత్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ప్రశాంతం....




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు ఇంటర్ రెండవ సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు 16 వేల 525 మంది విద్యార్థులు హాజరు ఖమ్మం జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ద్వితీయ భాష పేపర్ -1 గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 16 వేల 829 మంది హాజరు కావాల్సి ఉండగా, 16 వేల 525 మంది హాజరు అయ్యారని, 304 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడి యేట్ జిల్లా అధికారి రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తూ... సురక్షితమైన ప్రయాణం సాగించాలి ఎస్సై కారేపల్లి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితవైన ప్రయాణం సాగించాలని కారేపల్లి ఎస్సై గోపి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రెండోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో కారేపల్లిలో ఆటో డ్రైవర్లకు, వాహన దారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అతివేగం.. మద్యం మత్తు.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ జిల్లాలో దృష్టి సారించిందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు

# శాసనమండలిలో ఉద్రిక్తత.. తోపులాటతో సభ వాయిదా

అమరావతి, ఫిబ్రవరి 26 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఈరోజు రణరంగాన్ని తలపించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని చివరకు తోపులాటకు దారితీసింది. సభలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొనడంతో పరిస్థితి ఉద్విగ్నంగా మారింది. మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ముగిసిన తర్వాత కూడా ఈ అంశంపై మరింత చర్చ జరపాలని వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. అయితే వివరణ పూర్తయిందని స్పష్టం చేసిన మండలి ఛైర్మన్ మోషేనురాజు తదుపరి ప్రశ్నకు అవకాశం ఇచ్చారు. ఈ సమయంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడేందుకు ప్రయత్నించగా వైసీపీ సభ్యులు అడ్డుకున్నారు. తమ నిరసన కొనసాగుతుండగానే వీర్రాజుకు మైక్ ఇవ్వడంపై వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ తదితరులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా వారు వీర్రాజు సీటు వైపు దూసుకెళ్లడంతో సభలో కలకలం రేగింది. కేవలం వాగ్వాదం మాత్రమే కాకుండా దాడి యత్నం జరిగిందన్న ఆరోపణలు వినిపించాయి. పరిస్థితి విషమించడంతో మంత్రులు అనిత, గొట్టిపాటి రవికుమార్ వెంటనే స్పందించి సోము వీర్రాజుకు అండగా నిలబడ్డారు. ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదం కొనసాగడంతో సభ నియంత్రణ తప్పింది. చివరకు పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో ఛైర్మన్ మోషేనురాజు సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు

